## మాచవరంలో ఫ్యామిలీ ఫిజిషియన్

ప్రజాశక్తి - అంబాజీపేట

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మాచవరం-2 సచివాలయంలో పండు వారి పేట అంగన్వాడీ సెంటర్ 228 నందు మంగళవారం డాక్టర్ కె.ఎన్.శ్రీనివాస్ అధ్యక్షతన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. సిహెచ్‌ఒ బి.అప్పారావు వ్యక్తిగత శుభ్రత పౌష్టికాహారం గురించి పిల్లలకు వివరించారు. తదుపరి కుష్టు వ్యాధి సర్వేలో భాగంగా మాచవరం-4 సచివాలయంలో గల శివాలయం వీధిలో ఇంటింటా సర్వే నిర్వహించి కుష్టి వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పి (సిహెచ్‌ఒ) అనూష, ఎఎన్ఎం తులసి, సిహెచ్‌ఒ, సూర్యకుమారి, ఆశా వర్కర్లు వైద్య సేవలు అందించి అవసరమైన వారికి మందులు అందజేశారు.

సేవలు అందిస్తున్న వైద్యబృందం

# అరటి ధర ఆశాజనకం

- పెట్టుబడి డబ్బులు వస్తాయంటున్న రైతులు
- పెరుగుతున్న అరటి గెలల ధర
- సాగుపై ఆశక్తి చూపుతున్న రైతులు

నిన్నటి వరకు కర్పూర అరటి ధర పతనమవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులు, కౌలు రైతులు కొద్ది రోజుల నుంచి ధర ఆశాజనకంగా ఉండడంతో పెట్టుబడి డబ్బులు పోను కాస్త పెట్టుబడికి డబ్బులు వస్తున్నాయని అంటున్నారు. వివరాలు ఇవి..

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఆరుగాలం శ్రమించి పంటలు బాగా పండి దిగుబడి బాగా వచ్చి మంచి ధర పలికితే అంతకంటే రైతుకు ఆనందం ఉండదు. కాని వ్యాపారుల మాయాజాలంతో మంచి ధర పలికితే దిగుబడి ఉండదు, దిగుబడి ఉంటే ధర లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చేసేదేమీ లేక అయినకాడికి అమ్ముకుని నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు. అసలైతే కౌలు రైతుల పరిస్థితి అయితే మరి దయనీయంగా మారుతోంది. మళ్లీ పెట్టుబడి పెట్టాలంటే అప్పు దొరక్క అవస్థలు పడి వివరకు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం అరటి రైతుల పరిస్థితి ఇలాగే ఉంది.

**అరటి గెలలకు గిట్టుబాటు ధరలు**

మొన్నటివరకు అరటి గెల 50 రూపాయలు కంటే ధర దిగజారడంతో నష్టాల ఊబిలో ఉన్న రైతులు గత వారం రోజుల నుండి ఆరు గెలలు రూ.800 నుంచి రూ.1800 వరకు ధర పలికి ధర ఆశాజనకంగా ఉండడంతో రైతులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. పెట్టుబడులు పోను మళ్లీ పంట వేయడానికి కాస్త డబ్బులు రావడంతో రైతు ఆశలు చిగురిస్తున్నాయి. నియోజకవర్గంలోని 4 మండలాల్లో రైతులు ఎక్కువగా కర్పూర అరటి రకం పంట వేయడానికి మొగ్గుచూపుతున్నారు. పంట పొలాలలో సారవంతం లేకపోయినప్పటికీ పంట దిగుబడి బాగానే వస్తుంది. దీంతో ఎక్కువగా రైతులు, కౌలు రైతులు అరటి కర్పూర రకం వేయడానికి ఆసక్తి చూపుతున్నారు. కొత్తపేట నియోజకవర్గంలోని ఆత్రేయపురం, రావులపాలెం, ఆలమూరు, కొత్తపేట మండలాలలో సుమారు 26 వేల ఎకరాల్లో రైతులు వివిధ రకాల అరటి పంటలను సాగుచేస్తున్నారు ఇటీవల కాలంలో వాతావరణం అనుకూలించడంతో మంచి దిగుబడి వచ్చింది. మంచి రేటు వస్తుందని ఆశించిన రైతులకు చివరికి కన్నీళ్ళే మిగిలాయి. ఎకరాకు రూ.1లక్షా 50 వేల వరకూ ఇప్పటికే రైతులు పెట్టుబడి పెట్టారు. కౌలురైతులు రూ.60 వేల వరకూ శిస్తు కట్టారు. పంట బాగా పండడంతో గెలలను కోసి రావులపాలెం అరటి మార్కెట్ తరలించడంతో రేటు రూ.8 నుంచి రూ.18 వందల వరకు రావడంతో రైతులు కాస్త ఊరట లభించింది. అరటి గెలలను అమ్ముకునేందుకు పొలాల నుంచి రావులపాలెం మార్కెట్కు తీసుకొచ్చిన రైతులు రూ.300 ఖర్చులు పోగా రూ.500 నుంచి రూ.1000 వరకు రైతుకు మిగడంతో రైతులు ఆశలు కాస్త చిగురిస్తున్నాయి. అరటికి ఒడిశాలో విపరీతమైన డిమాండు ఉంటుంది. గోదావరి జిల్లాల్లో నుంచే ఎక్కువగా అక్కడికి కర్పూరరకం అరటి గెలలు ఎగుమతి అయ్యేవి. అయితే ప్రస్తుతం అక్కడ కూడా కర్పూరం రకం సాగు విస్తారంగా చేపట్టారు. కార్తీక మాసం నెల రోజులు కర్పూర రకం ధర బాగా పలికి ఎగుమతులు బాగా అయ్యాయి. అప్పటి నుండి దిగజారిన అరటి ధర సంక్రాంతికి కాస్త ధర పెరిగిన మళ్లీ ధర పతనం అయ్యింది. వారం రోజుల నుంచి ధర కాస్త పెరగడంతో అరటి ఎగుమతులు ఊపందుకున్నాయి. . అలాగే రావులపాలెం మార్కెట్ నుంచి మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్ తదితర రాష్ట్రాలకు ఎగుమతులు చేస్తూ ఉంటారు. ఆ రాష్ట్రాల్లోనూ అన్ని ప్రాంతాలలో అరటి సాగును చేపట్టడంతో ఎగుమతులు తగ్గాయి. ప్రస్తుతం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రావులపాలెం, అంబాజీపేట, రాజమహేంద్రవరం ప్రాంతాల్లో అరటి మార్కెట్ యార్డులు ఏర్పాటు చేశారు.

ఎగుమతులకు సిద్ధంగా ఉన్న అరటి గెలలు

**ఐదు ఎకరాలలో కర్పూర వేశాను**

ఐదు ఎకరాలు కౌలుకు తీసుకుని కర్పూర రకం అరటి వేశాను. మొన్నటి వరకు ధర పతనం అవ్వడంతో అప్పుల ఊబిలో కురుకుపోయాం. గత వారం రోజుల నుంచి అరటి ధర ఆశాజనకంగా ఉండడంతో పెట్టుబడి డబ్బులు వస్తున్నాయి.

-బందెల పెద్దింట్లు,కౌలు రైతు, ర్యాలి

## రహదారి భద్రతపై అవగాహన

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యం లో భట్లపాలెం బివిసి ఇంజినీరింగ్ కళాశాల నందు మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ విద్యార్థి డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న తర్వాతనే వాహనాలు నడపాలి అన్నారు. అలాగే హెల్మెట్ లేకుండా వాహనం తీయకూడదని ఉదాహరణ లతో వివరించారు. సోషల్ మీడియా లో ఎంత అవగాహన తో ఉంటున్నారో రహదారి భద్రత పట్ల అంతే బాధ్యతగా ఉండాలి అని విద్యార్థులకు వివరించి వారిచే ప్రతిజ్ఞ చేయించారు. అధికారులతో కూడా మాట్లాడి విద్యార్థులకు లైసెన్స్‌ల కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి వారికి లైసెన్స్ లు ఇప్పించాలి అని అలాగే విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగించాలి అని సూచించారు. జిల్లా రవాణా అధికారి డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వెహికల్ నడిపితే తల్లిదండ్రులకు శిక్షర్హులు అవుతారని, బాధ్యత గా వ్యవహరించాలన్నారు. కళాశాల చైర్మన్ కృష్ణ సతీష్ మాట్లాడుతూ మన కళాశాల విద్యార్థులు మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలి అన్నారు. అందరూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, ప్రిన్సిపాల్ రామారావు, కృష్ణారావు, దుర్గారావు, పీడీ రవిసుధీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీ హరీష్ మాధుర్

## నేడు ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉపాధి కార్యాలయం వారి ఆధ్వర్యంలో ప్రముఖ ప్రైవేటు కంపెనీలలో పనిచేయుటకు అమలాపురం ఉపాధి కల్పన నందు ఈనెల 29న బుధవారం జాబ్ మేళా నిర్వహిస్తామని జిల్లా ఉపాధి అధికారి యూ.వసంత లక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టెన్త్ నుంచి పిజి వరకు అర్హత ఉన్న ఆసక్తిగల నిరుద్యోగ యువత తమ బయో డేటా విద్యార్హత ధ్రువపత్రాలతో జిల్లా ఉపాధి కార్యాలయం నందు హాజరుకావాలని సూచించారు. ఈనెల 29వ తేదీ ఉదయం 10 గంటల నుంచి జిల్లా ఉపాధి కార్యాలయానికి ఆసక్తిగల నిరుద్యోగ యువతి, యువకులు హాజరు కావాలన్నారు. ముత్తూట్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నందు ప్రొబేషనరీ అధికారులు సిఆర్ఇ ఇంటెన్సివ్ ట్రైనింగ్ కొరకు 45 మంది అభ్యర్థులు అవసరం ఉందని విద్యార్హతలు డిగ్రీ లేదా పీజీ, పని చేయు స్థలాలు అమలాపురం, రాజోలు, కాకినాడ, కొత్తపేట, ముక్తేశ్వరం, రావులపాలెం, పి.గన్నవరం, రామచంద్రపురం అన్నారు. వార్షిక వేతనం రూ.2 లక్షల వరకు ఉంటుంద న్నారు. వయస్సు 18-35 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. శ్రీరామ్ ఫైనాన్స్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ నందు సేల్స్ అధికారులు 46 సేల్స్ మేనేజర్ 10 ఖాళీలు ఉన్నాయని విద్యార్హతలు 10 లేదా ఏదైనా డిగ్రీ పనిచేసే ప్రాంతాలు కోనసీమ జిల్లా అన్నారు. జీతం రూ.15 వేల నుంచి రూ. 20వేల మధ్య ఉంటుందని ఇన్ సెంట్రల్ కూడా ఇస్తారని వయస్సు 40 సంవత్సరాలలోపు ఉండాలన్నారు. టీం లీజ్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు 49 వరకు ఉన్నాయని విద్యార్హతలు 10 లేదా ఏదైనా డిగ్రీ పనిచేయు ప్రాంతాలు అమలాపురం రాజోలు, రాజమహేంద్రవరం, కాకినాడ, తుని, తాడేపల్లిగూడెం, ఉణుకు, భీమవరం అన్నారు. జీతం రూ.14వేల నుంచి రూ.18వేల వరకు ఉంటుందని ఇన్సెంటివ్ కూడా ఇస్తారని వయస్సు 35 సంవత్సరాలలోపు ఉండాలన్నారు.కిమ్స్ లో ఆయు భరోసా మార్కెటింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ లో 15 ఖాళీలు ఉన్నాయని విద్యార్హత ఏదైనా డిగ్రీ అన్నారు. పనిచేయు ప్రాంతం కోనసీమ జిల్లా అన్నారు. జీతం కంపెనీ నిబంధన మేరకు ఉంటుందని వయస్సు 35 సంవత్సరాలలోపు ఉండాలన్నారు. ఆసక్తి అర్హత ఉన్న నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి - కె. గంగవరం

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫార్మర్ రిజిస్ట్రీలో రైతులంతా నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ ఎడిఎ ఎస్‌వి.రంగారావు తెలిపారు. రైతులు ఈ రిజిస్ట్రేషన్ లో రిజిస్ట్రేషన్ నెంబర్ పొందాలని, ఇది స్థానిక రైతుసేవా కేంద్రంలో చేయించుకోవచ్చునని రామచంద్రపురం సహాయ వ్యవసాయ సంచాలకులు రంగారావు తెలియజేశారు భవిష్యత్తులో అన్ని సంక్షేమ పథకాలకు ఇదే ప్రామాణికం కానుందన్నారు. అలాగే దాళ్వా సాగులో మెళకువలు ఎరువుల పురుగుమందులు వాడకం లో జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యవాడ గ్రామ సర్పంచ్, ఎంపిటిసి సభ్యుడు, పాణింగపల్లిలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

డ్రైనేజీ పనులకు భూమి పూజ చేస్తున్న బోస్

## డ్రైనేజీ నిర్మాణానికి ఎంపీ బోస్ శంకుస్థాపన

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని కందులపాలెం గ్రామం పరిధిలోని గొల్లలదొడ్డిలో రూ. 30 లక్షలతో నిర్మించే మేజర్ డ్రైనేజీ పనులకు రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ శంకుస్థాపన చేశారు. గ్రామంలో డ్రైనేజీ లేక నీరు నిల్వ ఉండడం వల్ల స్థానికుల ఇబ్బంది పడుతున్నా విషయాన్ని గ్రామ పెద్దలు, స్థానిక యువ నాయకులు యువకు హరికిషన్ ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించి పనులను చేపట్టాలని ఎంపీ బోస్ రూ.30 లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ పిల్లి సూర్య ప్రకాష్, రామచంద్రపురం మున్సిపల్ చైర్‌పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, ఎంపిపి అంబటి భవాని, వైస్ ఎంపిపి నరాల రాజ్యలక్ష్మి, జడ్‌పిటిసి సభ్యుడు మెర్నీడి వెంకటేశ్వరావు, వాసంశెట్టి శ్యామ్, యంట్ల పట్టాభిరామారావు సత్యనారాయణ, సర్పంచ్ పెంకె కృష్ణ వేణి, వీరాఘవులు, ఎంపిటిసి సభ్యులు గుత్తుల అచ్యుతవేణి, శ్రీనివాస్, ఉప సర్పంచ్ వెంటపల్లి రామకృష్ణ, మాజీ సర్పంచ్ వెంటపల్లి శేషారావు తదితరులు పాల్గొన్నారు.

## పలు చోట్ల ఉచిత పశు వైద్యశిబిరాలు

యర్ర పోతవరం పశు వైద్య శిబిరంలో పాడి రైతులకు మందుల పంపిణీ

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల పశువైద్యశిబిరాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారులు పశువులకు వైద్యపరీక్షలు చేశారు. అనంతరం పాడి రైతులకు ఉచితంగా మందులు అందజేశారు.

**కె.గంగవరం**: మండలంలోని యర్ర పోతవరం గ్రామంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ పిల్లి రాంబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో పశువుల ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ అందజేస్తున్న పథకాలు పశుపోషకులకు వివరించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యులు మాధవరావు కాశీ విశ్వేశ్వర రావు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దూడల నాగేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు సాపిరెడ్డి దొరబాబు, ఉప సర్పంచ్ మణిబాబు, మాజీ సర్పంచ్ దున్న అన్నవరం, నానాజీ, సత్య శ్రీనివాస్, వెటర్నరీ అసిస్టెంట్ మురళి, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశువులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లు, ఏలిక పాముల మందులు అందజేశారు. కొత్తకోటలో ఏర్పాటుచేసిన పశు వైద్య శిబిరంలో వెటర్నరీ డాక్టర్ సంయుక్త లక్ష్మి, కోరసి దుర్గ, శ్రీనివాసు, సర్పంచ్ మల్లిడి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు. పశువులకు ఉచితంగా మందులుఅందజేశారు.**ఆలమూరు**: పాడిరైతులు ఉచిత పశు వైద్య సేవలు వినియోగం చుకోవాలని ఎంపిపి మాజీ చైర్మన్ సిరిపిన స్వామి నాయుడు, వైద్యాధికారి డాక్టర్ భాను ప్రసాదరావు అన్నారు. కూటమి ప్రభుత్వం పశుసంతతి పురోభివృద్ధి కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా మండలంలోని నర్సిపూడి పశువుల ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని మంగళవారం వారు ప్రారంభించారు. ఇందులో భాగంగా సుమారు 100 పశువులకు నట్టల నివారణ, వ్యాధి నిరోధక టీకాలు, గర్భకోశ సంబంధిత వ్యాధుల వంటి వాటికి వైద్య పరీక్షలు పూర్తి చేశారు. అలాగే పాడి రైతులకు పశువుల ఆరోగ్య రక్షణకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఉండమట్ల బాలాజీ, జెఏఓలు డాక్టర్ కె.తిరుమల రాజా, వి.సూర్యనారాయణ మూర్తి, కె.విజయభాను, విహెచ్ఎలు భవాని, రాజేష్, జాన్, తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం**: పశువులకు సక్రమ వ్యాధి పై పాడి రైతులు అవగాహన పెంపొందించుకోవాలని పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ కర్నీడి మూర్తి సూచించారు. భీమనపల్లిలో మంగళవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ ప్రారంభించారు. శిబిరంలో 63 పశువులకు పరీక్షలు నిర్వహించి నట్టల నివారణ మందులు అందించారు. అలాగే పాడి రైతులకు ఉచిత మందులను మాజీ జడ్‌పిటిసి సభ్యుడు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ బి.నాగేశ్వరరావు, పశు వైద్యాధికారి డాక్టర్ ఎం.నిరోషా అందజేశారు. కార్యక్రమంలో పాడి రైతులు ఆకేటి బాబులు, ఆకుల శ్రీనివాసరావు, ఆకేటి సత్తిబాబు, చీకట్ల నాని, జెవిఎ, కెవి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

నర్సిపూడిలో పశు వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న స్వామినాయుడు, డాక్టర్ భాను ప్రసాదరావు

భీమనపల్లిలో రైతులకు ఉచిత మందులు అందజేస్తున్న లక్ష్మీనారాయణమూర్తి తదితరులు

మాట్లాడుతున్న ఎంపిడిఒ ఎ.రాజు

## కిశోర బాలికల వ్యక్తిత్వ వికాసానికి కృషి

ప్రజాశక్తి - ఆలమూరు

కిశోర బాలికల వ్యక్తిత్వ వికాసానికి స్వయం సహాయక సంఘాలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ ఎ.గజలక్ష్మి, ఎంపిడిఒ ఎ.రాజు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం కిశోర బాలికల వికాసంపై ఒక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇందులో ఆరోగ్య, గ్రామ సచివాలయం, అంగన్‌వాడీ, విద్యాశాఖ, మండల మహిళా సమాఖ్య అధికారులు, సిబ్బంది శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ రాజు అధ్యక్షతన సిడిపిఒ గజలక్ష్మి, వైద్యాధికారి డి.సువర్చలాదేవి హాజరై ప్రసంగించారు. ఎఎన్ఎం, వెల్ఫేర్ అసిస్టెంట్, అంగన్‌వాడీ కార్యకర్త, ఉపాధ్యాయులు, మహిళా పోలీసు బృందంగా ఏర్పడి గ్రామంలో ప్రతి ప్రభుత్వప్రయివేటుకళాశాలలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శం చాలన్నారు. రక్త హీనత, మహిళా అక్రమ రవాణా, లింగ వివక్ష, బాల్య వివాహాలు నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించాలన్నారు. విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అనంతరం గ్రామ వారీగా కిశోర బాలికల వృత్తిత్వ వికాస బృందాలను నియమించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎఓ మెహర్ ప్రకాష్, ఎంఇఒలు భమిడిపాటి అప్పాజీ, పి.వి.సుబ్బరాజు, ఏపిఎం ఎ.ధనరాజు, సూపర్‌వైజర్లు టిఎన్‌వి. నాగలక్ష్మి, వై.అరుంధతి, గ్రామ స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ బి.నాగేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు లతేంద్ర వర్మ : ఎంఎల్ఎ దేవ

లతేంద్రవర్మను అభినందిస్తున్న ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

ప్రజాశక్తి - రాజోలు

సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ మౌలిక వసతులతో ఆధునీకీకరించిన ముదునూరి అశ్వినీరాజు మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు ముదునూరి లతేంద్ర వర్మ ఆదర్శప్రాయుడని రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం రాజోలు మండలంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల సమీకృత వసతి గృహం విద్యార్థుల సౌకర్యార్థం విద్యార్థులకు ముదునూరి అశ్విని రాజు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సుమారు రూ.11లక్షల వ్యయంతో వసతి గృహంలోని రూమ్‌లు, మరుగు దొడ్లను, కారిడార్ ఆధునికీకరణ పనులు చేపట్టారు. వాటిని ఎంఎల్ఎ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ మాట్లాడుతూ మంచి మనసు కలిగిన వారు మాత్రమే ఎటువంటి పనులు చేసేందుకు ముందుకు వస్తారన్నారు. రూ.కోట్లు ఉన్నా సాయం చేయాలని ధ్యక్పథం లేని వారు ఉన్నప్పటికి నేటి సమాజంలో లతేంద్రవర్మ లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారన్నారు. ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలపై హర్షం వ్యక్తం చేశారు. నెల రోజుల క్రితం హాస్టల్‌లోని ఫ్లోరింగ్, మరుగుదొడ్ల సక్రమంగా లేవని తమ దృష్టికి తీసుకురావడంతో అశ్వినీరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు స్పందించి వాటిని ఆధునికీకరణ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. లతేంద్ర వర్మ మాట తప్పకుండా అన్న మాట కంటే అత్యధికంగా నిధులు వెచ్చించి వసతి గృహం మరమ్మతులు చేపట్టడం హర్షణీయమన్నారు. అనంతరం దుశ్శాలువాతో లతేంద్రవర్మను సత్కరించారు. ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డెల్టా చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, డిసి చైర్మన్ పినిశెట్టి బుజ్జి, మలికిపురం ఎంపిపి మేడిచర్ల సత్యవాణి, రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి, చాగంటి స్వామి, కాకిన రామకృష్ణ, గెడ్డం బాల శేఖర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

దాతకు చిత్రపటం అందజేస్తున్న ఆలయ

## నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాజమహేంద్రవరానికి చెందిన చక్రావధానుల వెంకట సూర్య లక్ష్మి అమలాపురంలో మాణిక్యంబా సమేత శ్రీ భీమేశ్వరస్వామి వారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.1,00,000 విరాళం అంద చేశారు. ఈ విరాళాన్ని మంగళవారం దేవస్థాన సహాయ కమిషనర్, ఇఒ అల్లు వెంకట దుర్గ భవాని కి అందజేశారు. దాతకు ఇఒ స్వామివారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేశారు.





## సమస్యలు పరిష్కరించాలని ఆందోళన

- ఒఎన్‌జిసి గేటు వద్ద వంటావార్పు చేసిన జగ్గరాజుపేట గ్రామస్తులు
- చర్చలు సఫలకావడంతో ఆందోళన విరమణ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గ్రామ సమస్యలను పరిష్కరించాలంటూ చల్లపల్లి పంచాయతీ జగ్గరాజుపేట జిఎంఎఎ, ఒఎన్‌జి సి ప్లాంట్ గేట్ వద్ద మంగళవారం గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. స్థానిక సర్పంచ్ ఇసుకపట్ల జయమణి తోపాటు గ్రామస్తులు టెంట్ వేసి వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించి ఆందోళన చేపట్టారు. ప్లాంట్ కార్యకలాపాలు జరగకుండా అడ్డుకున్నారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆందోళన నిర్వహించగా విషయం తెలుసుకున్న ఒఎన్‌జిసి అధికారులు ఆందోళనకారుల వద్దకు వచ్చి చర్చలు జరిపారు. సీనియర్ దళిత నాయకుడు ఇసుకపట్ల రఘు బాబు, గ్రామ పెద్దలు డిమాండ్ లను ఒఎన్‌జిసి ఏరియా మేనేజర్ రవికిరణ్, ఐఎం.రామచంద్రుడు, సిఎస్ఆర్ మేనేజర్ శ్యామ్ లకు తెలిపారు. గ్రామంలో గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేసేందుకు ఎంపిక పాఠశాల ప్రహరీ ఎత్తు పెంచేందుకు, కాలనీలో డ్రైనేజీ పై తొమ్మిది సిమెంట్ బల్లలు వేసేందుకు గ్రామంలో 18 సోలార్ లైట్లు వేసేందుకు మిగిలిన ఉద్యోగాలు స్థానికులకు ఇవ్వడంతో పాటు డ్రైవర్ పోస్టులు ఇచ్చేందుకు ఒఎన్‌జిసి అధికారులు అంగీకరించడంతో ఆందోళన విరమించారు. ఒఎన్‌జిసి అధికారులతో జరిగిన చర్చల్లో సర్పంచ్ ఇసుకపట్ల జయమణి, సీనియర్ దళిత నాయకుడు ఇసుకపట్ల రఘుబాబు, బిఎస్‌పి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ పొలమూరి మోహన్ బాబు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేవు తిరుపతిరావు, పంచాయతీ వార్డు సభ్యులు సాకా దుర్గా సూరిబాబు, గ్రామ పెద్దలు సాకా బాలరాజు, నేరేడుమిల్లి సత్యనారాయణ, మాదే పెద్దిరాజు, గెడ్డం లక్ష్మణరావు, మెర్లా కృష్ణ, జనసేన నాయకులు కల్వకొలను తాతాజీ, ఎడిఎ శ్రీను, అమలాపురం రూరల్ సిఐ డి.ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గరాజుపేట ఒఎన్‌జిసి ప్లాంట్ వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

## సైబర్ నేరాలు అరికట్టేందుకు సహకరించాలి

ప్రజాశక్తి - అల్లవరం

మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని అమలాపురం రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్ అన్నారు. రవితేజ జూనియర్ కళాశాలలో రోడ్ సేఫ్టీ, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాల పై ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమం మంగళ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమలాపురం రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం అల్లవరం ఎస్ఐ హరీష్ కుమార్, పోలీసు సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అమలాపురం రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్

# నేరాలు ఘోరాలు

## గోదావరిలో వ్యక్తి గల్లంతు

**ప్రజాశక్తి - మామిడికుదురు**

పాశర్లపూడి- బోడసకుర్రు గ్రామాల మధ్య వైనతేయ వారధి పై నుంచి గుర్తుతెలియని వ్యక్తి మంగళవారం మధ్యాహ్నం గోదావరిలోకి దూకాడు. స్థానికులు తెలిపిన వివరాలుఇవి.. తన స్కూటీని బ్రిడ్జి పై ఉంచి ఒక్కసారిగా ఆ వ్యక్తి నదిలోకి దూకేసాడని తెలిపారు. ఈ ఘటనపై నగరం, అల్లవరం పోలీస్ స్టేషన్ల కు స్థానికులు సమాచారం అందించారు ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## గ్యాస్ పైప్ పేలడంతో గాయాలు

**ప్రజాశక్తి - కాట్రేనికోన**

మండల పరిధిలోని దొంతికూరు గ్రామంలో సోమవారం రాత్రి గ్యాస్ పొయ్యి వెలిగిస్తుండగా పైపు పేలడంతో ఒక వివాహితకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికలు తెలిపిన వివరాల ప్రకారం కొప్పిశెట్టి దుర్గాభవాని (25) తెల్లవారుజామున తన ఇంటిలో గ్యాస్ స్టౌవ్ వెలిగిస్తుండగా ఈ ప్రమాదానికి గురై తీవ్ర గాయాలు పాలయ్యింది. బంధువులు హుటాహుటిన అమలాపురంలో ఒక ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం ఆమెను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని బంధువులు తెలిపారు. క్షతగాత్రురాలికి భర్త, ఒక అమ్మాయి, ఒక అబ్బాయి ఉన్నారు.

## గాయపడిన యువకుడు మృతి

**ప్రజాశక్తి - ముమ్మిడివరం**

బైపాస్ రోడ్డుపై గత శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుల్లో ఒకరు చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందగా మరో యువకుడు మంగళవారం మృతి చెందాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అయినవిల్లి మండలం ఎరకలంకకు చెందిన వడ్డీ సిరాజ్ (18) అనాతవరంకు చెందిన తాడి పల్లంరాజులు మోటార్ సైకిల్ పై ముమ్మిడివరం వైపు వస్తున్నారు. అదే సమయంలో కాకినాడ నుంచి మలికిపురం వెళుతున్న నల్లి వంశి, గెద్దాడ మణికంఠలు మోటార్‌సైకిల్‌పై వెళుతున్నారు. ఈసమయంలో వీరి మోటార్‌సైకిళ్లు ఎదురెదురుగా ఢీకొనడంతో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని అమలాపురం ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా వడ్డీ సిరాజ్ కాకినాడ జిజిహెచ్ లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురంకు చెందిన మరో యువకుడు గెద్దాడ మణికంఠ (20)మంగళవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ప్రమాదంలో గాయపడిన మరో ఇద్దరు యువకులు చికిత్స పొంద ుతున్నారు. ఈ మేరకు ముమ్మిడివరం ఎస్ఐ డి జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉప్పాడలో పెట్రోల్ దొంగలు

**ప్రజాశక్తి - యు.కొత్తపల్లి**

ఉప్పాడ గ్రామంలో చిల్లర దొంగలు పేట్రేగిపోతున్నారు. ఇళ్ల వద్ద వాహనాలు నిలుపుదల చేస్తే పెట్రోలు, ద్విచక్ర వాహన సామాగ్రిని దోచుకుపోతున్నారు. అంతేకాకుండా మండలంలో పలు వాహనాలు చోరీకి గురవుతున్నాయి. ఉప్పాడ పంచాయతీ పరిధిలో ఉన్న సూరాడ పేట గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున మైలపల్లి కృపారావు, పరమళ్ళ అప్పలరాజు, గోసల యేసేబు, గేదెల వైకుంఠం, నేమాల గోపి వారి ఇంటి వద్ద ద్విచక్ర వాహనాలను రోజు లాగే నిలుపుదల చేసారు. సంక్రాంతి పండగ నుంచి గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్ దొంగలించుకుపోతున్నారని తెలిపారు. ఒక గ్లామర్ ద్విచక్ర వాహనానికైతే డూమ్, లైట్ దొంగలించారని తెలిపారు. ఉప్పాడ గ్రామంలో ఆగతాయిలు ఎక్కువయ్యారని పోలీసులు దృష్టి సారించాలని, రాత్రి సమయాల్లో పోలీసుల పహారా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

గాయపడిన బాధితుడు

## అడవి పంది దాడిలో వ్యక్తి తీవ్ర గాయాలు

**ప్రజాశక్తి-గోకవరం**

అడవిపంది దాడిలో అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండలం దొనేపల్లి గ్రామానికి చెందిన బి.విష్ణుదొర తీవ్రంగా గాయపడ్డాడు. దుంపతోటలో కాపాలదారునిగా విష్ణుదొర పనిచేస్తున్నాడు. మంగళవారం ఎప్పటిగాలే పనిలోకి వెళ్లాడు. ఈ సమయంలో పొలంలో ఉన్న అడవి పంది విష్ణుదొరపై ఒక్కసారిగా దాడి చేసింది. తీవ్రంగా గాయపడిన ఆయన్ని బంధువులు 108లో గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విష్ణుదొరకు చికిత్స అందుతుందని వైద్యులు తెలిపారు.

## 100 లీటర్ల సారా స్వాధీనం

**ప్రజాశక్తి - సీతానగరం**

మండలంలో దాడులు నిర్వహించి 100 లీటర్ల సారాను స్వాధీనంచేసుకున్నామని ఎస్ఐ డి.రామ్‌కుమార్ తెలిపారు. సీతానగరం పోలీసులకు అందిన సమాచారం మేరకు చీపురుపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనంపై నాటు సారా తరలిస్తున్న అచ్చయ్యపాలెం గ్రామానికి చెందిన పితాని ప్రసాద్ పోలీసులను చూసి వాహనాన్ని వదిలేసి పరారయ్యాడు. వాహనాన్ని, సారాను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

## గుంతలో పడి గేదె మృత్యువాత

**ప్రజాశక్తి-గోకవరం**

మండలంలోని కృష్ణునిపాలెం గ్రామంలో ప్రధాన రహదారి పక్కన గుంతలో పడి పాడిగేదె మృతువాత పడింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మూడు నెలల క్రితం ఎయిర్ టెల్ కంపెనీ సిబ్బంది ఎయిర్ టెల్ లైన్ మరమ్మతుల్లో భాగంగా ప్రధాన రహదారి చెంతన పెద్ద గుంతను తవ్వారు. అప్పటి నుంచి దాన్ని పూడ్చలేదు. ఈ గుంతలో గోకవరం గ్రామానికి చెందిన రాయి భద్రంకి చెందిన పాడే గేదె పడిపోయి మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని భద్రం తెలిపారు. ఎయిర్ టెల్ సిబ్బందిని అడుగగా వారు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి తగు న్యాయం చేయాలని కోరారు.

# సిఎం పర్యటనపై అధికారులతో సమీక్ష

**ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్**

సిఎం పర్యటనకు సంబంధించి మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎస్‌పి నరసింహ కిషోర్, జెసి చిన్న రాముడుతో కలిసి కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ఫిబ్రవరి 1న ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటిస్తారన్నారు. ఇందులో భాగంగా కొవ్వూరు మండలం దొమ్మేరులో గృహ ప్రవేశం కార్యక్రమం, ఎన్‌టిఆర్ సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. సిఎం పర్యటనకు సంబంధించి ఆయా శాఖల అధికారులు సమన్వయంతో శాఖా పరంగా చేపట్టాల్సిన పనులను బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పూర్తిస్థాయి ఇన్‌ఛార్జిగా జెసి చిన్నరాముడు వ్యవహరిస్తారన్నారు. హెలీప్యాడ్ ఏర్పాటు అంశానికి సంబంధించి ఆర్ అండ్ బి అధికారులు , ప్రొటోకాల్ వ్యవహారాలకు సంబంధించి ఆర్‌డిఒ పూర్తిస్థాయి బాధ్యత తీసుకోవాలన్నారు. అదేవిధంగా లా అండ్ ఆర్డర్ అంశాన్ని ఎస్‌పి పర్యవేక్షిస్తారన్నారు.

కొవ్వూరు డివిజన్ దొమ్మేరు గ్రామపంచాయతీకి సంబంధించిన పూర్తిస్థాయి యాక్షన్ ప్లాన్‌ను జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సిద్ధం చేయాలని ఆదేశించారు. శానిటేషన్, తాగునీరు, మున్సిపల్ అధికారులకు, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం జిల్లా సమాచార పౌర సంబంధాలు అధికారికి, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖతో ఇతర శాఖల అధికారులకు కేటాయించిన

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

పనులను వ్యక్తిగత బాధ్యతతో తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లకు సంబంధించి పూర్తి వివరాలు సిఎంఒ ఖరారు చేసిన అనంతరం వెల్లడిస్తామన్నారు. ఎస్‌పి డి.నరసింహకిషోర్ మాట్లాడుతూ జిల్లాలో సిఎం పర్యటనకు సంబంధించి ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో కొవ్వూరు ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు, డిఆర్‌ఒ టి.సీతారామమూర్తి, ఆర్‌డిఒలు రాణి సుస్మిత, కృష్ణనాయక్, హౌసింగ్ ఇన్‌ఛార్జి పీడీ కె.భాస్కర్‌రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి మృతిపై బంధువుల ఆందోళన

**ప్రజాశక్తి-రాజోలు**

నిరసన తెలుపుతున్న బంధువులు, కుటుంబ సభ్యులు

తాటిపాక గ్రామానికి చెందిన గుమ్మడి కుమార్ స్వామి (28) అనే యువకుడిని కొంతమంది వ్యక్తులు కొట్టి చంపి మంచినీటి చెరువులో పడవేశారని కుటుంబ సభ్యులు, బంధువులు మంగళవారం ఆందోళన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే తాటిపాక గ్రామానికి చెందిన కుమార్ స్వామి హైదరాబాదులో ఎసి మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలసి తాటిపాక వచ్చాడు. అతని కుటుంబ సభ్యులు తిరిగి హైదరాబాద్ వెళ్లిపోగా కుమార్ స్వామి ఇంటి వద్ద ఉండిపోయాడు. ఈనెల 25న రాత్రి సమయంలో కుమార్ స్వామి ఇంటి నుంచి బయటకు వెళ్లి ఉదయం వరకూ తిరిగి రాకపోవడంతో చుట్టు పక్కల గాలించారు. అయితే సోమవారం ఉదయం కుమార్ స్వామి ఇంటి సమీపంలో ఉన్న తాగునీటి చెరువులో శవమై తేలాడు. మృతుని మేనమామ సారిక వెంకట శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు ప్రమాదశాత్తు చెర్వులో పడి మృతి చెందినట్లు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే మంగళవారం ఉదయం అదే చెరువులో మేక శరీర భాగాలు తేలడంతో మృతిని కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. శనివారం రాత్రి సిగరెట్ కాల్చడం కోసం చెరువు గట్టుకు వెళ్లిన కుమార్ స్వామిని మేక మాంసం దొంగిలించడానికి వచ్చాడనే నెపంతో మాంసం విక్రయదారులు మొగ్గ అప్పలరాజు, మొగ్గ సత్తిబాబు(దేవ), మొగ్గ విజయ రాజు, పాక సుందర రావు అనే వ్యక్తులు కొట్టి చంపేసి చెరువులో పడేశారని ఆరోపించారు. ఈమేరకు మంగళవారం రాజోలు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అందోళన చేపట్టారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని, కుమార్ స్వామిది హత్యేనని, నిందితులను అరెస్టు చేయాలని నినాదాలు చేశారు. గ్రామ సర్పంచ్ కోటిపల్లి రత్నమాల అక్కడికి చేరుకొని వారికి సంఘీభావం తెలిపారు. ఈసంఘటన పై రాజోలు ఎస్ఐ బి.రాజేష్ కుమార్ ను వివరణ కోరగా మృతుని మేనమామ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామన్నారు.

# పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి - మండపేట**

దేశంలోనే అధిక వడ్డీని ఇచ్చే తపాలా శాఖలోని పొదుపు పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పోస్ట్ మాస్టర్ ఎంవి.సుబ్బారెడ్డి సూచించారు. మంగళవారం మారేడుబాక, పట్టణ పరిధిలోని ఫైర్ స్టేషన్, పార్వతి నగర్, ఆనంద నగర్, మహిళా నగర్ తదితర ప్రాంతాల్లో పొదుప పథకాలపై అవగాహన కల్పించారు. అధిక వడ్డీని ఇచ్చే సుకన్య సమృద్ధి యోజన టైం డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, గ్రామీణ తపాలా బీమా తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రామచంద్రపురం పోస్టల్ ఇన్ స్పెక్టర్ పి.కామేశ్వంరావు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు తపాలా కార్యాలయంలో పొదుపు పథకాలపై మేళా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవి.నారాయణరావు, కొండపల్లి సూర్యనారాయణ, ఎమ్‌డి ఎం.షరీఫ్, ఎ.అనూష, ఎస్.దుర్గాదేవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స కోసం రూ.9లక్షల సాయం

**ప్రజాశక్తి - కరప**

మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాకినాడ రూరల్‌కి చెందిన 29 మంది క్షత గాత్రులకు మెరుగైన వైద్యం కోసం ఎంఎల్‌ఎ పంతం నానాజీ రూ,.9 లక్షలు సహాయం అందించినట్లు పంతం సందీప్ తెలిపారు. ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కాకినాడకు రూరల్ ప్రాంతానికి చెందిన పలువురు గాయాలపాలయ్యారు. వారిని పరామర్శించిన ఎంఎల్‌ఎ పంతం నానాజీ క్షత గాత్రులకు మెరుగైన వైద్యం కోసం పంతం ఫౌండేషన్ ద్వారా రూ.5 లక్షలు, తదేకం ఫౌండేషన్ ద్వారా రూ.4 లక్షల మొత్తం 9 లక్షలను మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి పంతం తనయుడు సందీప్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీనివాస్, రూరల్ మండలం ఉపాధ్యక్షుడు అద్దంకి వీరబాబు పాల్గొన్నారు.

## ప్రజల హక్కులను కాపాడేందుకు కృషి

**ప్రజాశక్తి - సామర్లకోట**

గిరిజన ప్రజల హక్కులను కాపాడేందుకు కృషి చేయాలని ఎపిఎస్ఐఆర్‌డి జాయింట్ డైరెక్టర్ శ్రీదేవి అన్నారు. మంగళవారం స్థానిక విస్తరణ శిక్షణా కేంద్రంలో ఏజెన్సీ మండలాలకు చెందిన గ్రామ కార్యదర్శులకు ప్రిన్సిపల్ జె.వేణుగోపాల్ అధ్యక్షతన శిక్షణ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన మండలాల్లో ఫిబ్రవరి నెలలో పెసా చట్టంపై ప్రజలకు, అధికారులకు, ఎస్‌హెచ్‌జి సభ్యులకు, ఎన్‌జిఒలకు శిక్షణ ఇవ్వనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ కృష్ణమోహన్, ఫ్యాకల్టీలు ఎ.శ్రీనివాసరావు, వి.ప్రసాద్, కెఆర్.నిహారిక, వి.ఆంజనేయులు, ఎం.చక్రపాణిరావు, డిఆర్ఎన్.పద్మజ పాల్గొన్నారు.

## 'నమ్మించి మోసం చేసిన బాబు'

**ప్రజాశక్తి - జగ్గంపేట**

ఎన్నికల ముందు ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకుని నేడు చంద్రబాబు మోసం చేశారని వైసిపి బూత్ కమిటీల జిల్లా అధ్యక్షులు ఒమ్మి రఘురామ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇవ్వడం, ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకుని అమలు పరిచే సమయం వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితి బాలేదని, జగన్ రాష్ట్రాన్ని అప్పులు పలు చేశారని తప్పించుకోవడం దారుణమన్నారు. సూపర్ సిక్స్ అమలు బాధ్యత తీసుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అరాచక పాలన రాజ్యమేలుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనను ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

## ఆర్‌ఒబిపై రక్షణ చర్యలు

**ప్రజాశక్తి - సామర్లకోట**

సామర్లకోట రైల్వే ఓవర్ బ్రిడ్జి రైలింగ్ ప్రమాదభరితంగా ఉండటంతో పోలీసులు రక్షణ చర్యలు చేపట్టారు. మంగళవారం రాత్రి ట్రాఫిక్ ఎస్ఐ డపా గరగరావు ఆధ్వర్యంలో సిబ్బంది తీగతో భద్రత వలయాన్ని ఏర్పాటు చేశారు.

## నేడు చొల్లంగి తీర్థం

**ప్రజాశక్తి - తాళ్లరేవు**

మండలంలోని చొల్లంగి తీర్థం బుధవారం జరగనుంది. ఈ మేరకు చొల్లంగి గ్రామంలోని సోమేశ్వర స్వామి ఆలయం, అభయ ఆంజనేయ స్వామి ఆలయం, వెంకటేశ్వర స్వామి ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చొల్లంగి తీర్థం సందర్భంగా బుధవారం ట్రాఫిక్‌ను అధికారులు మళ్లించారు. అమలాపురం నుంచి కాకినాడ వెళ్లే బస్సులు తాళ్లరేవు మండలం జి.వేమవరం పంచాయతీ జామకాయల తూము సెంటర్ నుంచి కరప మండలం గొర్రి పూడి మీదుగా వెళ్లాలి. కాకినాడ నుంచి అమలాపురం వెళ్లే బస్సులు నడకుదురు, గురజనాపల్లి మీదుగా తాళ్లరేవు మండలం వైపు వెళ్లాలని కాకినాడ డిపో మేనేజర్ తెలిపారు.

## ఉపాధి కల్పన పథకాన్ని వినియోగించుకోవాలి

**ప్రజాశక్తి - యానాం**

అర్హులంతా పిఎం ఉపాధి కల్పన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి అన్నారు. మంగళవారం పరిపాలనాధికారి కార్యాలయంలో పిఎం ఉపాది కల్పన పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత ముందుకు వచ్చి చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందాలని సూచించారు. ఈ పథకం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చనన్నారు. ఈ కార్యక్రమంలో డిక్ ఆఫీసర్ పి.గిరీష్‌కుమార్, ఐటిఐ ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణ సుధాకర్, గుత్తుల రామారావు, బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## నలుగురు బిల్లు కలెక్టర్ల సస్పెన్షన్

**ప్రజాశక్తి - యానాం**

యానాంలో రిక్రియేషన్ క్లబ్‌లకు ట్రేడ్ లైసెన్సులు మంజూరు వ్యవహారంలో మున్సిపాలిటీ బిల్ కలెక్టర్లు నలుగురుపై సస్పెండ్ చేస్తూ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పుదుచ్చేరి లోకల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరక్టర్ సౌందర్య రాజన్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే ఈ వ్యవహారంలో అప్పటి మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రగాశం సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఒకేసారి నలుగురు ఉద్యోగులు సస్పెండ్ కావడంతో నియోజకవర్గంలో కలకలం రేపుతుంది.

## పంట కాలువలోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు

**ప్రజాశక్తి - పెద్దాపురం**

సామర్లకోటకు చెందిన ప్రయివేట్ స్కూల్ బస్ మండలంలోని వడ్లమూరు గ్రామంలో విద్యార్థులను ఎక్కించుకుని బయలుదేరిన స్కూల్ బస్ దారిలో వంట కాలువ వద్ద అదుపు తప్పి వంటకాలువలోకి పల్టీ కొట్టింది. ఆ సమయంలో బస్సులో ఏడుగురు విద్యార్థులు ఉన్నారు. స్థానికులు బస్సులో ఉన్న పిల్లలను బయటకు తీశారు. పిల్లలకు స్వల్పగాయాలతో బయటపడ్డారు. సంఘటనా ప్రాంతాన్ని ఎస్ఐ వి.మౌనిక పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సైన్సు ప్రయోగాలపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాశక్తి - పెద్దాపురం**

స్థానిక రామారావు పేటలోని ఎసిటి సైన్స్ సెంటర్లో మంగళవారం గౌతమి మోడల్ స్కూల్ 6వ తరగతి విద్యార్థులకు ప్రయోగాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్దా శ్రీనివాస్ విద్యార్థులకు ఆహార పదార్థాలలోని అంశాలు, సామగ్రిని గ్రూపులుగా వర్గీకరించడం, పదార్థాలను వేరు చేసే విధానం వంటి పాఠ్యాంశాలకు సంబంధించిన అనేక అంశాలపై ప్రయోగాల ద్వారా అవగాహన కల్పించి విద్యార్థులతో ప్రయోగాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రయోగ శాల సహాయకురాలు కే సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పర్యాటక కేంద్రంగా తలుపులమ్మ లోవ

**ప్రజాశక్తి - తుని**

తలుపులమ్మ లోవ దేవస్థానాన్ని టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేస్తానని ఎంఎల్‌ఎ యనమల దివ్య అన్నారు. మంగళవారం తుని రూరల్ లోవ కొత్తూరులో తలుపులమ్మ తల్లి దేవస్థానంలో రూ.3.65 కోట్ల దేవస్థానం నిధులతో ఎక్సెలేక్టర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోవ దేవస్థానాన్ని టూరిజం కేంద్రంగా తీర్చిదిద్ది దేశంలో ఉన్న అన్ని ప్రాంతాల వారు వచ్చి అమ్మవారిని దర్శించుకోవడానికి అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యనిర్వాహకులు పెనుముచ్చు విశ్వనాథరాజు, నాయకులు యనమల రాజేష్, దూలం మాణిక్యం, యస్.లోవరాజు, డి.చిరంజీవరాజు, గాడి రాజబాబు పాల్గొన్నారు.

## ఎఇఆర్‌ఒగా వెంకటేశ్వరరావు నియామకం

**ప్రజాశక్తి - యానాం**

యానాం అసెంబ్లీ నియోజకవర్గానికి అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారిగా సబ్ తాలూకా ఆఫీసు డిప్యూటీ తహశీల్దార్ ఆర్.జ్యోతి వెంకటేశ్వరరావును నియమిస్తూ పుదుచ్చేరి జిల్లా ఎలక్షన్ అధికారి ఎంఎం వినయెరాజ్ ఆదేశాలు జారీ చేశారు. రాజ్ భవన్, బాహోర్ నియోజకవర్గాలకు సైతం నూతనంగా అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులను నియమించారు.

## ఫిజియోథెరఫీ కేంద్రం పరిశీలన

**ప్రజాశక్తి - పెద్దాపురం**

స్థానిక భవిత కేంద్రాన్ని ఎంఇఒ విఆర్‌కె.చౌదరి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఫిజియోథెరఫీ క్యాంపును దివ్యాంగ బాలల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎంఎల్.శివజ్యోతి, ఫిజియోథెరపిస్టు డాక్టర్ అపర్ణ, భవిత ఉపాధ్యాయులు బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, బి.ఆనందరావు పాల్గొన్నారు.

## ఎపిజిఐ కౌన్సిల్ సమావేశానికి ఆహ్వానం

**ప్రజాశక్తి - పెద్దాపురం**

ఫిబ్రవరి 2న కాకినాడ అంబేద్కర్ భవన్లో జరిగే ఎపిజిఐ తృతీయ కౌన్సిల్ సమావేశానికి హాజరు కావాలని మండల స్థాయి అధికారులకు కమిటీ సభ్యులు ఆహ్వానాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా శాఖల ఉద్యోగులందరూ ఈ సమావేశంలో పాల్గొని ఉద్యోగుల ఐక్యతను పెంపొందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎఇఒలు ఎన్‌వి.ప్రసాద్, స్రవంతి, కణితి ప్రసన్నకుమార్, అఖిల్ పాల్గొన్నారు.

## స్వచ్ఛత గ్రామాలపై వీడియో కాన్ఫరెన్స్

**ప్రజాశక్తి - గండేపల్లి**

స్వచ్ఛత గ్రామాలపై పంచాయతీ రాజ్ కమిషనర్ మంగళవారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారని ఎంపిడిఒ నాతి బుజ్జి తెలిపారు. మండలంలో అన్ని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రతీ ఇంటికీ మరుగుదొడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, చెత్త నుంచి సంపద కేంద్రాలు అన్నీ పనిచేసేవిధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ అప్పలరాజు, ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దళిత నాయకులు

## దళిత కుటుంబంపై కక్ష సాధింపు

**ప్రజాశక్తి - రాజానగరం**

రాజానగరం మండలం తోకాడ చెందిన దళిత కుటుంబానికి చెందిన మేకల లక్ష్మీపతిరావు కొద్ది రోజులుగా అధికారులు, తెరవెనుక బలమైన సామాజికవర్గానికి చెందిన వారు చేస్తున్న పనులతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. లక్ష్మీపతిరావు ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. పూలే, అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి ఉద్యమాలు చేస్తుంటాడు. ఆయన ఇల్లు ప్రధాన రహదారి పక్కన ఉంది. ఆయన ఇంటి ముందు జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఇది కొందరికి నచ్చకపోవడంతో వేధింపులకు గురి చేశారు. అయినా లొంగకపోవడంతో ఇంటి నుంచి బయటకు వస్తున్న రహదారి డ్రెయినేజీపై సిమెంట్ బల్లలు వేసి దానిపై కుర్చోడానికి వీలుగా సిమెంట్ కుర్చీ బల్లలు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. కక్షపూరితంగానే కొంత మంది ఇలా చేస్తున్నారని ఆయన వాపోతున్నాడు. దీనిపై దళిత సంఘాల నాయకులు ముప్పిడి శ్రీను, కోనేరు లాజర్, నాగేశ్వరరావు తదితరులు స్థానిక తాహశీల్దార్ జెవిఎల్ దేవికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. తహశీల్దార్‌ను వివరణ కోరగా లక్ష్మీపతిరావు ఇంటి ముందు ఉన్న సిమెంట్ బల్లు తీయించేశామన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని ఎంపిడిఒకు చెప్పామన్నారు.

డిఎస్‌పికి స్వాగతం పలుకుతున్న ఎస్ఐ, సిఐ

## సీతానగరం పోలీస్‌స్టేషన్‌లో డిఎస్‌పి తనిఖీలు

**ప్రజాశక్తి - సీతానగరం.**

సీతానగరం పోలీస్‌స్టేషన్‌లో నార్త్‌జోన్ డిఎస్‌పి వై.శ్రీకాంత్ మంగళవారం తనిఖీలు నిర్వహించారు. సిఐ సత్యకిషోర్ ఆధ్వర్యంలో స్టేషన్‌లో రికార్డులు పరిశీలించారు. కేసులు, తదితర వివరాలను సీతానగరం ఎస్ఐ రామ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## డిసిపిఒ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్**

మహిళ సంక్షేమం మరియు సాధికారక అధికారి కార్యాలయంలో డిసిపిఒ పోస్టు కోసం నోటిఫికేషన్ విడుదలైంది. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 6వరకూ దరఖాస్తు చేసుకోవచ్చు. తూర్పు గోదావరి జిల్లా వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. బొమ్మూరు మహిళా ప్రాంగణం వద్ద గల జిల్లా మహిళా మరియు సాధికారత కార్యాలయంలో దరఖాస్తును అందించాల్సి ఉంటుంది.

## అంతర్వేది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**ప్రజాశక్తి - సఖినేటిపల్లి**

అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలను ఫిబ్రవరి 4 నుండి 13వరకు అధికారులు ఘనంగా నిర్వహించాలని జెసి టి. నిషాంతి ఆదేశించారు. మంగళవారం అంతర్వేది దేవాలయ పరిసర ప్రాంతాలు పరిశీలించి అనంతరం అతిథిగృహం నందు జిల్లాస్థాయి అధికారులు ఎంపిడిఒలు, తహశీల్దార్లతో ఉత్సవ ఏర్పాట్లు సన్నద్ధతపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్సవాల ఆరు సెక్టార్లకు అధికారులను నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బాలాజీ, డిఆర్‌ఒ రాజకుమారి, ఆర్‌డిఒ పి.శ్రీకర్, డి.అఖిల, కె.మాధవి, దేవస్థానం ఇఒ సత్యనారాయణ, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వన్నెచింతలపూడి విద్యార్థులకు అభినందన

**ప్రజాశక్తి - అమలాపురం రూరల్**

దక్షిణ భారత దేశ స్థాయిలో నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ద్వితీయ స్థానం సాధించి విజేతలుగా నిలిచిన వన్నెచింతలపూడి జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు పి. రోహిణి, ఎస్. శశివదన, గైడ్ టీచర్లుగా వ్యవహరించిన పి. ప్రకాష్, జి. నాగ సత్యనారాయణలను మంగళవారం అమలాపురం లోని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు స్వగృహంలో ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు అభినందించారు. దక్షిణ భారతదేశ స్థాయిలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన మల్టీపర్పస్ సైక్లింగ్ మిల్ ప్రాజెక్టునకు ద్వితీయ బహుమతి లభించిందని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వివరించారు. పుదుచ్చేరిలో ఈ నెల 21 నుంచి 25 వరకు దక్షిణ భారతదేశ సైన్స్‌ఫెయిర్ నిర్వహించారు. కార్యక్రమం లో అమ్ముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి నల్లా స్వామి, మాజీ ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ ఉదయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**పాస్‌పోర్టు పడిపోయినది**

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్ మండలం, ధవళేశ్వరం గ్రామం, డోర్ నెం. 4-274 కాపురస్తులు గుండపు లక్ష్మీపతిరావు, S/o. గుండపు వెర్రియ్య నా యొక్క పాస్‌పోర్టు నెంబర్ **M 9177915** గల పాస్‌పోర్టు ది. 27-1-2025వ తేదీన ధవళేశ్వరంలో బస్టాండ్ దగ్గర నుంచి కడియం వైపునకు వస్తుండగా వేమగిరి హైవే వద్దకి చేరుకునేసరికి నా పాస్‌పోర్టు పడిపోయినది. కావున ఎవరికైనా దొరికిన ఎడల పై అడ్రస్‌కు అందజేయగలరు.

**మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో**
**O.S. 279/2022, I.A. 283/2022**

*Between:*
**పిటీషనరు:** అంకం వీర్రాజు
మరియు
**రెస్పాండెంట్లు:** 1. రుత్తల వీర రాఘవమ్మ
2. రుత్తల పూజిత
3. రుత్తల ఉషాశ్రీ

**పేపరు ప్రకటన**

పై నెంబరు దావా I.A. 283/2022 లో
**R-2:** రుత్తల పూజిత
**R-3:** రుత్తల ఉషాశ్రీ,
D/o. లేటు సత్యన్నారాయణ, సామర్లకోట

అను వార్లుకు ఎన్నిసార్లు కోర్టు నుండి దావా I.A. లో నోటీసులు పంపించినా గ్రామంలో లేరని సదరు బేటాలు తిరిగి వచ్చుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, మీరు పై కోర్టు వారు ఎదుట **ది. 11-2-2025 సంllరం తేదీ ఉదయం 10.30 గంllలకు** కోర్టుకు హాజరు కావలెను. లేని యెడల సదరు దావా I.A. లో మిమ్ములను పిలిచి ఎక్స్‌పార్టీ చేసి పిటీషనరు పక్షమున దావాలో తీర్మానించడమగునని తెలియజేయడమైనది.

పిటీషనరు తరపున అడ్వకేటు
**కె.వి.రాయుడు**
రామారావుపేట, పెద్దాపురం
సెల్: 9247124466

**మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో**
**O.S. 279/2022**

*Between:*
వాది: అంకం వీర్రాజు
మరియు
ప్రతివాద్లు: రుత్తల వీర రాఘవమ్మ, వగైరా

**పేపరు ప్రకటన**

పై నెంబరు దావాలో
**D-2:** రుత్తల పూజిత
D/o. లేటు సత్యన్నారాయణ, సామర్లకోట.
**D-3:** రుత్తల ఉషాశ్రీ,
D/o. లేటు సత్యన్నారాయణ, సామర్లకోట.

అను వార్లుకు ఎన్నిసార్లు కోర్టు నుండి దావా సమన్లు పంపించినా గ్రామంలో లేరని సదరు బేటాలు తిరిగి వచ్చుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, మీరు పై కోర్టు వారు ఎదుట **ది. 11-2-2025 సంllరం తేదీ ఉదయం 10.30 గంllలకు** కోర్టుకు హాజరు కావలెను. లేని యెడల సదరు దావాలో మిమ్ములను పిలిచి ఎక్స్‌పార్టీ చేసి వాది పక్షమున తీర్మానించడ మగునని తెలియజేయడమైనది.

వాది తరపున అడ్వకేటు
**కె.వి.రాయుడు**
రామారావుపేట, పెద్దాపురం
సెల్: 9247124466

**మహారాజశ్రీ రాజమహేంద్రవరం 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఓ.ఎస్.నెం. 771/2023**

బిట్వీన్:
పుల్లెపు వరలక్ష్మి ...వాది
మరియు
బండి సత్యవతి ...ప్రతివాది

టు,
**ప్రతివాది:** బండి సత్యవతి, భర్త: అబ్బులు, వయస్సు 51 సం.లు, వృత్తి: గృహిణి, R/o. రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.

**నోటీసు**

పై నెంబర్ దావాలో ప్రతివాదిగా ఉన్నారు. మీకు కోర్టు వారు ఎన్ని సార్లు నోటీసులు మరియు సమన్లు పంపించినప్పటికిని మీరు ఉద్దేశపూర్వకంగా సదరు నోటీసులు మరియు సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయుచునందున కోర్టు వారి ఆదేశం ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబర్ దావా **ది. 04-02-2025 న వాయిదా ఉన్నది. కావున మీరు ఆరోజు ఉదయం గంll 10.30 నిllలకు** స్వయంగా కానీ లేదా ప్లీడరు గారి ద్వారా కానీ పై కోర్టు వారి ముందు హాజరు అయ్యి మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసు కోవలెను. లేని యడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియజేయుచున్నాము.

RAJAMAHENDRAVARAM
Dt: 28-01-2025
Mr. **V.S.R.S.NAIDU**, ADVOCATE
RAJAMAHENDRAVARAM
CELL: 9440892893

**IN THE COURT OF THE IIND ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE (MACT) AMALAPURAM : EAST GODAVARI DISTRICT**
**M.V.O.P.NO. 111/2024**

*Between:*
Kokkirigadda Nageswararao and others (3rd and 4th petitioners is being minor represented by his father and natural guardian Kokkirigadda Nageswararao P1)
*....Petitioners*
AND
Sirra Siva Kumar and another
*....Respondents*

**Notice to Respondent:**

**R-1:** Sirra Siva Kumar, S/o Bhaskararao, Hindu, Age 33 years, D No: 10-222, Ramakanchiraja Nagaram, Karapa Village, Kakinada, E. G. Dt., Pin: 533 462 (Rider cum Owner of Unicorn Motor Cycle bearing Regd. No: AP 39 KF 2583)

In the above M.V.O.P N.O. 111/2024 the 1st respondent hearing date stand posted **to 21-02-2025 at 10.30 AM** before the 2nd additional district and sessions Judge Amalapuram, E. G. Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.

***Hearing date: 21-02-2025***

**N.RAJASEKHAR,** Advocate
Amalapuram Amalapuram, E.G.Dt., A.P
Dt. 10-01-2025 Cell: 9849193665